


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader



ఆశాలపై లారీ‌చార్జి జగన్‌రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శనం: అచ్చెన్నాయుడు

2

ఎట్టకేలకు కోడికత్తి శ్రీనుకు బెయిల్

4

హవ్వ సిగ్గుచేటు!! ఆర్థికమంత్రి బుగ్గన దాచిన పచ్చి నిజాలు

9

ముగిసిన శాసనసభ బడ్జెట్ సమావేశాలు

## వెల్లడైన అధికార సభ్యుల అసంతృప్తి, ధిక్కార ధోరణి



- చివరి రోజున కోరంలేక సభ ఆలస్యం
- సినిమా కోసం సభ రెండు గంటలపాటు వాయిదా
- సమావేశాలకు ముఖం చాటేసిన అధికార పార్టీ సభ్యులు
- ముఖ్యమంత్రి పట్ల విశ్వాస రాహిత్యానికి నిదర్శనమన్న అచ్చెన్నాయుడు
- ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం
- ముగిసిన 15వ శాసనసభ గడువు
- ఐదేళ్లలో 78 రోజులే సమావేశమైన సభ

5


## ఇక లోకేష్ 'శంఖారావం'



- 11 నుంచి ప్రారంభం
- ఇచ్ఛాపురంలో తొలిసభ
- యువగళం యాత్ర సాగని నియోజకవర్గాలు చుట్టివచ్చేలా ప్రణాళిక
- ప్రజలతో మమేకం కానున్న యువనేత
- 120 నియోజకవర్గాల్లో 40 రోజుల పాటు కార్యక్రమం
- రా..కదలిరా సభలు ముగిశాయి, త్వరలోనే చంద్రబాబు రోడ్ షోలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడి

2

కౌంట్‌డౌన్ కామెంట్రీ



## జగన్ కుట్రల వల్లే చంద్రబాబు అక్రమ అరెస్టు

- అధైర్యం వద్దు, తోడుగా ఉంటాం
- కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ
- రూ 3 లక్షల ఆర్థిక సాయం అందజేత
- కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భువనమ్మ భరోసా

7



## ఆడపిల్లల్ని చదువుల్లో ప్రోత్సహించాలి

- మహిళలు తలుచుకుంటే దేన్నైనా సాధించగలరు
- ఎన్టీఆర్, చంద్రబాబు మహిళా సాధికారత కోసం కృషి చేశారు
- అమరావతే రాష్ట్ర రాజధానిగా నిలుస్తుంది.
- మహిళా పాడిరైతులతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి

6

## సైకిల్ జోరుకు ఫ్యాను ముక్కలే!

- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే..
- టీడీపీకి 17 ఎంపీ సీట్లు, 45 శాతం ఓట్లు
- వైసీపీకి 8 ఎంపీ సీట్లు, 41 శాతం ఓట్లు
- ఇండియా టు డే సర్వేలో వెల్లడి

4



## అసెంబ్లీ చరిత్రలో ఈ ఐదేళ్లు చీకటి రోజులు

- మైక్ ఇవ్వకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కారు
- ప్రతిపక్ష సభ్యులపై భౌతికదాడులు, బూతులు
- మహిళలను కించపరిచిన కౌరవసభ ఇది
- వల్ల జేసిల ప్రతులు దగ్ధం చేశాం
- టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు విమర్శ



8

# జగన్ కుట్రల వల్లే చంద్రబాబు అక్రమ అరెస్టు



- అధైర్యం వద్దు, తోడుగా ఉంటాం
- కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ
- రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేత
- కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భువనమ్మ భరోసా



తాడికొండ: టీడీపీ అధినేత చంద్రబాబును ప్రజలకు దూరం చేయాలి, పోటీ అనే మాట లేకుండా చేయాలనే జగన్మోహన్ రెడ్డి కుట్రపన్ని ఆయనను అక్రమంగా అరెస్టు చేయించారని బాధిత కుటుంబాలకు భువనేశ్వరి వివరించారు. జగన్ నిరంకుశ చర్యల వల్ల చంద్రబాబు అక్రమ అరెస్టుతో పార్టీ కార్యకర్తలు మనస్తాపానికి గురై మృతిచెందారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు భువనేశ్వరి ధైర్యం చెప్పారు. నిజం గెలవాలి కార్యక్రమాన్ని గురువారం గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలో నిర్వహించారు. మొదటగా ఫిరంగిపురం మండలం, [illegible] గ్రామంలో పార్టీ కార్యకర్త [illegible] వెంకటేశ్వరరావు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. వెంకటేశ్వరరావు(65), గత ఏడాది సెప్టెంబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. వెంకటేశ్వరరావు భార్య లక్ష్మి, కుమారుడు బంగారుబాబు, బాలవరమ్మ, కుటుంబ సభ్యులను భువనమ్మ ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం తాడికొండ మండలం, బండారుపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త తూమాటి బాలయ్య కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. బాలయ్య(67), గత ఏడాది సెప్టెంబర్ 14న గుండెపోటుతో మృతిచెందారు. బాలయ్య భార్య విజయలక్ష్మి, కుమారులు సురేష్ బాబు, పాపారావు, కుటుంబ సభ్యులను భువనమ్మ ఓదార్చి ధైర్యం చెప్పారు. వారికి రూ.3లక్షల చెక్కు అందించారు. అనంతరం మండల కేంద్రమైన తుళ్లూరు గ్రామంలో పార్టీ కార్యకర్త [illegible] సాంబశివరావు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. సాంబశివరావు(65), గత ఏడాది సెప్టెంబర్ 10న గుండెపోటుతో మృతిచెందారు. సాంబశివరావు భార్య సౌభాగ్యం, కుమారులు నాగార్జున, మహేశ్వర్రావు, కుటుంబ సభ్యులను భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. అనంతరం తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామంలో పార్టీ కార్యకర్త గొరకంటి మల్లికార్జునరావు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. మల్లికార్జునరావు(49), గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 10న మృతిచెందారు. మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు భువనమ్మను చూసి భావోద్వేగానికి గురయ్యారు. వారిని భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. మల్లికార్జునరావు కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం తుళ్లూరు మండలం, వెంకటపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త లంక నరసింహారావు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. నరసింహారావు(62), గత ఏడాది సెప్టెంబర్ 17న గుండెపోటుతో మృతిచెందారు. నరసింహారావు కోడలు అనిత, కుమారులు నాగేశ్వరరావు, వెంకటనారాయణ, కృష్ణలను భువనమ్మ ఓదార్చి ధైర్యం చెప్పారు. వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. పర్యటన పూర్తయిన అనంతరం భువనమ్మ మహిళా [illegible] ముఖాముఖి నిర్వహించారు. ముఖాముఖి నిర్వహించిన అనంతరం ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు.



**నేటి షెడ్యూల్:**

9వ తేదీ ఉదయం 10:00 - ఉండవల్లి నివాసం నుండి భువనమ్మ బయలుదేరుతారు
11:20 - నందిగామ నియోజకవర్గం, చందర్లపాడు మండలం, కోనాయపాలెం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ
మధ్యాహ్నం 12:15 - జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.
1:00 - జగ్గయ్యపేట నియోజకవర్గం, జగ్గయ్యపేట మండలం, గౌరవరం పంచాయతీలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.
1:40- జగ్గయ్యపేట మండలం బలుసుపాడు పంచాయతీలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.













# అసెంబ్లీ చరిత్రలో ఈ ఐదేళ్లు చీకటి రోజులు





- మైక్ ఇవ్వకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కారు
- ప్రతిపక్ష సభ్యులపై భౌతికదాడులు, బూతులు
- మహిళలను కించపరిచిన కౌరవసభ ఇది
- నల్ల జీఓల ప్రతులు దగ్ధం చేశాం
- టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు విమర్శ

అమరావతి: రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఈ ఐదేళ్లు చీకటిరోజులని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు విమర్శించారు.వాకౌట్ చేస్తున్నామని చెప్పేందుకు కూడా మైక్ ఇవ్వని విధంగా ప్రతిపక్షాల గొంతు నొక్కారని ఆరోపించారు. మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా సభ జరిగిందన్నారు.ఒక సినిమా కోసం సభను వాయిదా వేయడాన్ని నిరసిస్తూ శాసన సభను బహిష్కరించి బయటకు వచ్చిన అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో తీసుకొచ్చిన ప్రజాస్వామ్య వ్యతిరేక చీకటి జీవోల ప్రతులను టీడీపీ ఎమ్మెల్యేలు దగ్ధం చేశారు. అనంతరం రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని మరో 20 ఏళ్లు వెనక్కి నెట్టిన చీకటి జీవోలను తీసుకొచ్చారని విమర్శించారు. ఆయా జీవోల వివరాలను ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య చరిత్రలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ, విభజనానంతర రాష్ట్రంలోకానీ శాసనసభ జరిగిన తీరు ఒకెత్తు అయితే, 4ఏళ్ల 10నెలల జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో జరిగింది ఒక ఎత్తు అన్నారు. జగన్ రెడ్డి పాలనలో శాసనసభ నిర్వహించిన రోజులన్నీ బ్లాక్ డేస్‌గా అభివర్ణించారు. నిండుసభ సాక్షిగా ప్రతిపక్ష సభ్యులపై వైసీపీ సభ్యులతో, దాడులు చేయించింది ఈ సభలోనే. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు బూతులతో ప్రతిపక్ష సభ్యులపై విరుచుకుపడింది ఈ సభలోనే. ప్రజాస్వామ్యంలో అధికార పక్షానికి, ప్రతి పక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిన తరుణంలో ప్రతిపక్షసభ్యులను మాట్లాడనీయకుండా వారి గొంతుకలు నొక్కేసింది ఈ సభలోనే. మహిళల ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కించపరిచేలా జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ శాసనసభను కౌరవసభగా మార్చింది. ఇలాంటి అనేక దుశ్చర్యలకు, ప్రజాస్వామ్య హనన చర్యలకు వేదికగా నిలిచిన ఈ సభలో చేసిన అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు సంబంధించిన జీవోలను తగలబెట్టామని రామానాయుడు చెప్పారు.

**టీడీపీ సభ్యులు దహనం చేసిన చీకటి జీవోల ప్రతులు ఏమిటంటే...!**

**జీవో నెం : 2430** - మీడియాస్వేచ్ఛపై ఆంక్షలు విధిస్తూ తీసుకొచ్చిన జీవో

**జీవో నెం : 217** - మత్స్యకారుల గొంతుకలు కోస్తూ తీసుకొచ్చిన జీవో

**జీవో నెం : 159** - రాజధాని అమరావతిని విధ్వంసం చేస్తూ మూడు రాజధానుల పేరుతో తీసుకొచ్చిన జీవో

**జీవో నెం : 98** - చంద్రన్న పెళ్లికానుక, చంద్రన్న బీమా పథకాల రద్దు జీవో

**జీవో నెం : 99** - చంద్రబాబు రైతుల్ని ఆదుకోవడానికి తీసుకొచ్చిన రైతు రుణమాఫీని రద్దుచేస్తూ తీసుకొచ్చిన జీవో

**జీవో నెం : 96** - అప్పు పెట్టే అన్నదాతలను కులం, మతాల వారీగా వర్గీకరించి, కౌలు రైతుల నోట్లో మట్టికొట్టిన జీవో

**జీవో నెం: 22** - అన్నదాతలను గతప్రభుత్వాలు అందించిన ఉచిత విద్యుత్‌కు మంగళం పాడుతూ జగన్‌రెడ్డి సర్కార్ రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తూ తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన జీవో

**జీవో నెం: 464** - రైతులకు సున్నావడ్డీ రుణాలు చంద్రబాబు రూ.3లక్షల వరకు అందిస్తే, దాన్ని రూ.లక్షకు కుదిస్తూ జగన్‌రెడ్డి సర్కార్ తీసుకొచ్చిన జీవో

**జీవోనెం: 90**- మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి,మద్యాన్ని ప్రధాన ఆదాయవనరుగా ప్రకటించి మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయంతో అప్పులు తీసుకురావడానికి జారీ చేసిన జీవో

**జీవో నెం: 512** - ప్రజల భూములకు రక్షణ లేకుండా జగన్ సర్కార్ తీసుకొచ్చిన ల్యాండ్‌టైటిల్ యాక్ట్ జీవో

ఇలాంటి చీకటి జీవోలను ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం 2400కు పైగా తీసుకొచ్చిందని రామానాయుడు చెప్పారు. రాష్ట్ర శాసనసభను జగన్‌రెడ్డి కౌరవ సభగా మార్చిన తీరుని నిరసిస్తూ వైసీపీ ప్రభుత్వ చీకటి జీవోలను దగ్ధంచేశాం. జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో కౌరవసభగామారిన శాసనసభ తిరిగి, చంద్రబాబు పవన్ కల్యాణ్ నాయకత్వంలో గౌరవసభగా మారాకే తిరిగి టీడీపీ సభ్యులందరం సభలో అడుగు పెడతామని రామానాయుడు స్పష్టం చేశారు.



ఆంధ్రప్రదేశ్‌ను వైకాపా ప్రభుత్వం రూపంలో పట్టిన శని, దరిద్రం వదిలిపోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. శాసనసభకు వెళ్లేముందు సచివాలయం సమీపంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద ప్రభుత్వ తీరుపై టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా 'ఉపాధి లేక నిరుద్యోగుల ఆకలి కేకలు, రక్షణ లేక మహిళల ఆర్తనాదాలు' అంటూ బ్యానర్లు ప్రదర్శించారు. గత ఐదేళ్లుగా చేసిన ప్రతి చట్టమూ రాష్ట్ర వినాశనం కోసమేనని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందని నిలదీశారు. ఏపీలోనే అత్యధిక నిరుద్యోగిత రేటు ఉందన్నారు. అనంతరం వారంతా అసెంబ్లీకి కాలినడకన బయలుదేరి వెళ్లారు.



# రాష్ట్రాన్ని.. వైసీపీ లూటీ చేసింది

## ధ్వజమెత్తిన జీవీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం): వైసీపీ నేతలు రాష్ట్రాన్ని అప్పుల పేరుతో లూటీ చేశారని, పేదల సంక్షేమం పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెరదీశారని జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు, నరసరావుపేట టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ..**

అసెంబ్లీలో ఆత్మస్తుతి పరనింద తప్ప మరొకటి లేదని, అంకెల గారడీ మోసం తప్ప బడ్జెట్ వలన ఉపయోగం లేదని, బడ్జెట్ మొత్తం అభూత కల్పనలేనని అన్నారు. వైసీపీ నేతలు రాష్ట్రాన్ని అప్పుల పేరుతో లూటీ చేశారని, పేదల సంక్షేమం పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెరదీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ బడ్జెట్ పై సొంత పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే, ప్రజలకు మేలు చేసే ఒక్క అంశం కూడా జగన్ రెడ్డి సర్కార్ ఐదేళ్లలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లలో కనిపించలేదన్నారు. ముఖ్యమంత్రి సహా, వైసీపీ నేతల దోపిడీ సామర్థ్యం పెరిగిందని ప్రభుత్వం తాజా బడ్జెట్లో సామర్థ్య ఆంధ్రా అనే ప్రస్తావన చేయలేదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని వేధిస్తూ, వారికిచ్చిన హామీలు అమలు చేయకుండా పని భారంతో బెదిరింపులతో వారి పై కక్షసాధింపులకు పాల్పడు తోందన్నారు. పల్నాడు, ప్రకాశం జిల్లాలో రైతులు కరువుతో అల్లాడిపోతున్నారని, నిన్న ప్రకటించిన బడ్జెట్‌లో వరికెపూడిసెల ప్రాజెక్టు కు నిధులు కేటాయించకుండా పల్నాడు ప్రజలకు తీరని ద్రోహం చేశారన్నారు.

సోషల్ మీడియాలో ఫేక్ పోస్టుల తో వైసీపీ నీచ రాజకీయాలు చేస్తుందని, బిజేపి కాళ్లపై పడటం, కాళ్ళు మొక్కటం వైకాపా సంస్కృతే కానీ తెలుగుదేశానికి ఆ అవసరం లేదని అన్నారు. వైసిపి నాయకులు ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకుంటారు, కానీ టిడిపి నేతలు ఫిర్యాదు చేస్తే చర్యలు ఉండవన్నారు. వైకాపా ఫేక్ పోస్టులను ఊరికే వదిలిపెట్టం అని, చంద్రబాబు



ఫేక్ పోస్టుల పై పోలీసులు కు ఫిర్యాదు చేస్తాం అన్నారు. అమీత్ షా పిలుపు మేరకే చంద్రబాబు ఢిల్లీ వెళ్లారని, చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా, అది రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఉంటుంది కానీ, జగన్ లా వ్యక్తి గత స్వార్థం కోసం ఉండదన్నారు.

**డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ..**

నరసరావుపేటలో ఎమ్మెల్యే గోపిరెడ్డి హత్య రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని , పల్నాడు ఎస్పీ వైసీపీ కండువా కప్పుకొని పని చేస్తున్నారన్నారు. తురిమెళ్ల గ్రామంలో పట్ట పగలే మా కార్యకర్త శ్రీనివాసరావు పై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నరసరావుపేట నియోజకవర్గంలో మీరు చేసిన పాపాలే రాబోయే రోజుల్లో శాపాలుగా మిమ్మల్ని నాశనం చేస్తాయని, నరసరావుపేటలో రాబోయే ఎన్నికల్లో వైసిపి కి డిపాజిట్ లు కూడా రావని, టిడిపి జెండా ని ఎగుర వేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మన్నన్ షరీఫ్, జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# 'నిజం గెలవాలి' స్ఫూర్తిదాయకం

## నారా భువనేశ్వరిని కలిసిన తెలుగుయువత

గుంటూరు (చైతన్యరథం): స్కిల్ డెవలెప్మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టుతో మనస్తాపానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు గుండె ధైర్యానిస్తున్న నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర స్ఫూర్తిదాయకమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో గురువారం భాగంగా గుంటూరు జిల్లా పరిధిలోని మంగళగిరి, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు.ఈ సందర్భంగా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కారణంగా మానసిక వేదనతో చనిపోయిన వారి కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి భరోసానిస్తూ ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు



# బులుగు బ్యాచ్ బలుపు ఇంకో 60 రోజులే !

- రాష్ట్రాన్ని నాశనం చేసి నీతులు చెప్పడం వైసీపీ నేతలకే చెల్లింది
- ఓటమి భయంతో ఏం మాట్లాడుతున్నారో తెలియని స్థితిలో మంత్రి వేణు ఉన్నాడు
- మీడియా సమావేశంలో వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్ ధ్వజం



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాన్ని నాశనం చేసి నీతులు చెప్పడం వైసీపీ నేతలకే చెల్లిందని, ఓటమి భయంతో బులుగు బ్యాచ్ ఏం మాట్లాడుతున్నారో తెలియని స్థితిలో ఉన్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని టీడీపీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ గెలుపు ఖాయమవ్వడంతో బులుగు ముఠా మతి భ్రమించిందన్నారు. ఏం మాట్లాడుతున్నారో, ఏం చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదిన. అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలంతా ఎగ్గొట్టడం జగన్ రెడ్డి నిర్ణయాలపై తిరుగుబాటుకు నిదర్శనమన్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్తే మీరెందుకంత వణుకుతున్నారు? కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఐదేళ్లు ఏం చేశాడు?. తన కేసుల కోసం హెూదాను తాకట్టు పెట్టడం నిజం కాదా? ప్రత్యేక హెూదాతో పాటు.. రైల్వే జోన్, కడప స్టీల్, పోలవరానికి నిధులు, అమరావతి నిధులు, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లాంటి ఏ ఒక్క హామీ గురించైనా కేంద్రాన్ని నిలదీశారా? ఏం ఉద్ధరించారని ఇంకా వేణుగోపాల్ మాట్లాడుతున్నాడు? అని ప్రశ్నించారు. వై.వి.సుబ్బారెడ్డి ముందు మోకరిల్లి కూర్చున్నపుడే వేణుగోపాల్ స్థాయి ఏంటో ప్రజలకు అర్థమైందని, అలాంటి వ్యక్తి చంద్రబాబు, లోకేశ్ గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. అలా కాదని ఇష్టానుసారం వాగితే తీవ్ర పరిణామాలుంటాయని గురుమూర్తి హెచ్చరించారు.

# విద్యుత్ కోతలతో జనం గగ్గోలు..

## -వైసీపీ అసమర్థతపై ధ్వజమెత్తిన ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం): వేసవికి ముందే వేళాపాళాలేని విద్యుత్ కోతలతో ప్రభుత్వం ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోందని మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో గంటలకొద్దీ విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. సరిగ్గా వాడకం పెరిగే రోజుల్లో పగలు, రాత్రి తేడా లేకుండా ఇలా కోతలు పెడుతుంటే ప్రజల అవసరాలు తీరేది ఎలా అని ప్రశ్నించారు. జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని, మున్సిపాల్టీల్లోనూ చెప్పాపెట్టని కరెంటుకోతలతో కొన్నిచోట్ల నీటి కటకటలు కూడా పెరుగుతున్నాయని వాపోయారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడులో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ప్రత్తిపాటి ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజా వేదిక సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడికి వెళ్లినా కరెంటు లేదన్న మాటలే వినిపించాయని తెలిపారు. ఒకవైపు విద్యుత్ ఛార్జీల వడ్డనలో ఎక్కడా రాజీ పడని జగన్ సర్కారు వారికి కావాల్సిన సమయాల్లో కరెంట్‌ను మాత్రం ఎందుకు అందించలేక పోతోందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు అధికారికంగానే 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన



ప్రభుత్వం సర్‌ఛార్జీల రూపంలో ప్రజలపై మరింత భారం వేసిందని, అదనంగా వసూలు చేస్తోన్న ఆ డబ్బులన్నీ ఏం చేస్తున్నారో చెప్పాలన్నారు. పైకి మాత్రం రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ సమస్య లేదని చెబుతున్న ప్రభుత్వం మరి ఈ కోతలు ఎందుకు అమలు చేస్తోందని సమాధానం చెప్పాలన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించడంతో పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాను ప్రాధాన్యతాంశంగా తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్ అండ్ కో

- ఏపీ బడ్జెట్టా లేక అది బుగ్గన అంకెల గారడీనా?
- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్‌ను అప్పులాంధ్రప్రదేశ్‌గా జగన్ అండ్ కో మార్చేసిందని, ఆర్థిక మంత్రి బుగ్గన గారడీ అంకెలతో బడ్జెట్‌ను భ్రష్టుపట్టించాడని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆరోపించారు. నందిగామ పట్టణం కాకాని నగర్ నందు గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ పై తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును.. రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు.

బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత.. ఖర్చులు పిసరంత.పన్నుల బాదుడు తప్ప ఏపీ బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు, వైసీపీ హయాంలో ఏపీ అప్పులు రెట్టింపు అయ్యాయని ఆమె అన్నారు.

వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్ గా మారింది. వైసీపీ హయాంలో ధరల పెంపు.. పన్నుల భారం, విద్యుత్ ఛార్జీల వడ్డనలో



ఎక్కడా రాజీపడని వైసీపీ సర్కార్ ఇప్పటి వరకు 7 సార్లు పెంచి, ఛార్జీల పేరుతో మరింతగా వడ్డింపు తెగబడింది.

నాడు - నేడు పేరుతో స్కూల్స్ కు రంగులు వేసి రూ. 3 వేల కోట్ల అవినీతి. జగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధింపు. కార్పొరేషన్ హామీలు - రూ. 1,10,603 కోట్లు, కార్పొరేషన్ తనఖాలు - రూ. 94,928 కోట్లు, డిస్కమ్ బకాయిలు - రూ. 27,284 కోట్లు,కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు - 95,400 కోట్లు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న జగన్ సర్కార్, వచ్చే ఎన్నికలలో జగన్ సర్కారును ఇంటికి పంపటానికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు.

# యరపతినేని అధ్యక్షతన సమీక్షా సమావేశం



గురజాల (చైతన్యరథం): మాచవరం మండలం మాచవరం గ్రామం లోని మునుసుబు కళ్యాణ మండపం నందు గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన మాచవరం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులకు,క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలకు "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం పనితీరుపై, కుటుంబ సాధికార సారధులు, ఓటర్ వెరిఫికేషన్, బూత్ లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన తగు చర్యలను యరపతినేని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

# రాజకీయ నాయకుడంటే 'గద్దె'లాగా ఉండాలి

## - ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ తూర్పు (చైతన్యరథం): కృష్ణాజిల్లాలో సేవా కార్యక్రమాలు మొదలైందే గద్దె రామమోహన్ వద్ద నుంచేనని ఆయన గన్నవరంలోనే మొదలు పెట్టారని, ఆ సేవా కార్యక్రమాలే గద్దె రామమోహన్ రాజకీయ నాయకుణ్ణి చేసిందని, రాజకీయ నాయకుడు అంటే గద్దె రామమోహన్ లాగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

గురునానక్ నగర్లోని ఎన్.ఏ.సి కళ్యాణమండపంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు, చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, తానా సభ్యులు పుట్టగుంట సురేష్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ..** ఒక సామాన్య కుటుంబంలో పుట్టి, తన వ్యాపారాల్లో వచ్చిన లాభం నుంచి ప్రజలకు గద్దె రామమోహన్ సేవా కార్యక్రమాలు చేసేవారన్నారు. 1994లో గద్దె టిడిపి టిక్కెట్ ఆశిస్తే అప్పటి పరిస్థితుల్లో పార్టీ ఇవ్వలేకపోయిందని, దాంతో అక్కడి ప్రజలు సేవచేసే మీలాంటి వారు ఎమ్మెల్యే అయితే మరింత మందికి చేస్తారనే ఉద్దేశ్యంతో ఆయన్ను అక్కడి ప్రజలు పట్టుబట్టి ఇండిపెండెంట్గా పోటీ చేయించి ఎన్టీఆర్ గాలిలో సైతం ఇండిపెండెంట్గా గెలిపించారన్నారు. 1994లో ఎన్టీఆర్ పుల్లను నుంచోపెట్టినా గెలిచారని, అటువంటి సమయంలో కూడా గద్దె రామమోహన్ ఇండిపెండెంట్గా 11 వేల మెజార్టీతో గెలుపొందారన్నారు. గద్దె రామమోహన్ను 1999లో విజయవాడ పార్లమెంటు చంద్రబాబు పంపిస్తే 90 వేల మెజార్టీతో గెలిచి ఎం.పి అంటే ఎలా ఉండాలి అంటే "గద్దె" లాగా ఉండాలి అనే విధంగా పనిచేశారన్నారు. ఆ సమయంలో తన కార్యాలయంలో ఒక సెక్రటరియేట్లో ఏ విధంగా అన్ని విభాగాలకు అధికారులు ఉండి పనిచేస్తారో అదే విధంగా గద్దె రామమోహన్ ఎం.పిగా సొంత డబ్బులతో జీతాలు ఇచ్చి అదే విధంగా అన్ని విభాగాలకు రిటైర్డ్ ఉద్యోగస్తులను పెట్టి ప్రజలకు మంచి పనులు చేశారన్నారు. గద్దె రామమోహన్ ఏ నాడు పార్టీకి నష్టం చేకూరేలా వ్యవహరించలేదని, అందువల్లే రెండు సార్లు ఎక్కడికి వెళ్లమంటే అక్కడికి వెళ్ళి పోటీ చేసి ఓడిపోయి గద్దె నష్టపోయాడు గాని పార్టీకి ఏనాడు ఎదురు తిరగలేదన్నారు. కేశినేని నాని ఎం.పిగా గెలవడానికి గద్దె రామమోహన్నే కారణమని, నాని కూతురు స్వేతకు కార్పొరేటర్ సీటు ఇచ్చి గెలిపించిన వ్యక్తి గద్దె రామమోహన్ అని ఇది నగర ప్రజలందరికీ తెలుసన్నారు.

ఆ విషయం మరిచిన కేశినేని నాని ఆయన వల్లే గద్దె రామమోహన్ రెండు సార్లు గెలిచారంటూ నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడన్నారు. తన లాంటి ఒక చిన్న బి.సి నాయకుడిని రాష్ట్రం నలుమూలలో ఎక్కడికి వెళ్లినా నన్ను గుర్తు పట్టేంతగా ఈ స్థానంలో ఉండటానికి గద్దె రామమోహనే కారణమన్నారు. అవినీతికి, అక్రమాలకు, దౌర్జన్యాలకు దూరంగా ఉండే వ్యక్తి గద్దె రామమోహన్ అన్నారు. గతంలో చంద్రబాబు ప్రక్కన ఢిల్లీలో తిరిగే కేశినేని నాని ఇప్పుడు సందుల్లో అవినాష్ ప్రక్కన తిరుగుతున్నాడంటే ఆయన స్థాయి ఏ విధంగా దిగజారిపోయిందో అర్థం అవుతుందన్నారు.

**ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ..** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే ఆ కుటుంబాలు ముందుకు సాగుతాయనే ఉద్దేశ్యంతో 2014-19 వరకు చంద్రబాబు మెప్మా ద్వారా కుట్టు శిక్షణా తరగతులు నిర్వహించి, వారికి స్టైఫండ్ ఇచ్చి, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఆనాడు చంద్రబాబు ఊరూరు తిరిగి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా శక్తివంతులను చేశారని, అందుచేతనే నేడు నగరంలో ఎన్నో బ్యాంకులు కొత్తగా వెలిశాయని, ఎంతో మంది ఉపాధి పొందుతున్నారంటే డ్వాక్రా సంఘాలే కారణమన్నారు. అటువంటి మహా వృక్షంలా డ్వాక్రా సంఘాలు ఉంటే ఆ మహావృక్షాన్ని కూకటి వేళ్ళతో తీసివేసేలా డ్వాక్రా మహిళలు దాచుకున్న డబ్బులను సైతం కాజేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కూడా ప్రతి కుటుంబం నెలకు 15 వేలు సంపాధించుకునేలా ఉపాధి మార్గాలు ఏర్పాటు చేస్తే జగన్ అటువంటి మార్గాలను నిర్వీర్యం చేశారన్నారు. శాంతిభద్రతలను కాపాడుతూ మహిళలకు ప్రత్యేకంగా కాలేజీలు ఏర్పాటు చేసి వారిని ఇతరదేశాలకు పంపిన వ్యక్తి చంద్రబాబు అయితే, గంజాయిలకు యువతను బానిసలుగా మార్చిన వ్యక్తి జగన్ అన్నారు. వైకాపా నాయకులు గంజాయిని ఆధాయ వనరుగా చేసుకుని విచ్చలవిడిగా గంజాయిని విక్రయిస్తున్నారన్నారు. గంజాయి మత్తులో దాడులు చేయడం, బ్లేడుతో దారినపోయే వారిని బెదిరించడం జరుగుతుందన్నారు. గంజాయి మత్తులో తప్పులు చేస్తూ పోలీసులకు యువత దొరికితే వారి జీవితం నాశనం అవుతుందని, వారికి ఉద్యోగాలు రావన్నారు. జగన్ మద్యంతోనే రాష్ట్రంలో అనేక మంది మన చుట్టుప్రక్కల వారే చనిపోయారన్నారు. 33 వేల మంది మహిళలు అదృశ్యం అయ్యారని దానిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఆ 33 వేల మంది ఏమైపోయారో ఇప్పటికీ తెలియలేదన్నారు.






శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులను ప్రతిపక్షాలపై దాడులకు, ప్రశ్నించేవారిని అరెస్ట్ చేయడానికి మాత్రమే వినియోగించడం వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు నిర్వీర్యం అయ్యాయన్నారు.

**జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ..** తెలుగుదేశం పార్టీ మహిళల పక్షాన నిలబడే పార్టీ అన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఎన్టీఆర్ ఆస్తిలో సమాన హక్కు కల్పించారన్నారు. వంటగది దాటి బయటకు వచ్చేందుకు బయపడే మహిళలు నేడు బ్యాంకుల్లో డబ్బులు వేసి కుటుంబాలను పోషించుకుంటున్నారంటే అది చంద్రబాబు పున్యమేనన్నారు. అమరావతి కోసం 33 వేల ఎకరాల భూమిని ఇచ్చారంటే అది చంద్రబాబుపై వారికున్న నమ్మకమే కారణమన్నారు. అమరావతిలో సచివాలయం, హైకోర్టులతో పాటు ఇతర భవనాలను చంద్రబాబు నిర్మించి అభివృద్ధి చేస్తే, జగన్ వచ్చిన నిర్మాణంలో ఉన్న కట్టడాలను నిలిపివేశారన్నారు. అనంతపురంలో కియా పరిశ్రమను చంద్రబాబు తెస్తే జగన్ ఉన్న పరిశ్రమలను వెల్లగొట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు నెలకు రూ.1500 వందలు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రబాబు జగన్ లాగా పరిపాలన చేతకాని వ్యక్తి కాదని, సంపద సృష్టించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అందువల్లే అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

తానా సభ్యులు పుట్టగుంట సురేష్ మాట్లాడుతూ గద్దె రామమోహన్ సేవా కార్యక్రమాలు చేయడంలో తమలాంటి వారికి ఆదర్శమన్నారు. తానా తరుపున మెడికల్ క్యాంపులు, ఉపాధి మార్గాల ఏర్పాటు, కుట్టుమిషన్లు పంపిణీ చేసి జన్మభూమి రుణం తీర్చుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, ఎస్. ఫిరోజ్, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయిబాబు, గుండు శ్రీను, మాదల చిన్నతల్లి, గొరిపర్తి నామేశ్వరరావు, రాయి రంగమ్మ, వేముల దుర్గారావు, అమిర్నేని కరుణకుమారి మరియు పలువురు తెలుగుదేశం-జనసేన పార్టీల డివిజన్ అధ్యక్షులతో పాటు పలువురు పాల్గొన్నారు.

---

## అధికారంలోకి వచ్చిన వెంటనే గన్నవరంలో 15వేలమందికి ఇళ్ల స్థలాలు

### - టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు హామీ

గన్నవరం (చైతన్యరథం): టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గన్నవరం నియోజకవర్గంలోని అర్హులైన 15 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామని గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గం లో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు దక్కలేదని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ ఇళ్ల స్థలాలు చంద్రబాబు నాయుడుని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కుల మతాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ అంకెల గారడి తప్ప ప్రజలకు ఉపయోగపడేలా లేదన్నారు. రూ.13000 కోట్ల రెవిన్యూ లోటును రూ.44 వేల కోట్లకు రూ.35 వేల కోట్ల ద్రవ్య లోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చలువే అని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్లో కొత్త అంశాలు లేవని వెంకట్రావ్ విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పులు రూ.11.58 లక్షల కోట్లని ఇందులో కాంట్రాక్టర్ ల పెండింగ్ బిల్లులు రూ.95,400 కోట్లు ఉన్నాయని



తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువులు ధరలతో పాటు అన్ని రకాల ధరలు పెరిగాయని,విద్యుత్ బిల్లులు, రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచారని ప్రభుత్వం పై మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీలు ఇప్పటికే 7 సార్లు పెంచారని గుర్తు చేశారు. రైతు భరోసా లబ్ధిదారుల సంఖ్య తగ్గించడంతోపాటు సున్నా వడ్డీ పంట రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ.3 లక్షల కుదించారని ప్రభుత్వంపై యార్లగడ్డ ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి స్కీము ఒక స్కామ్ గా మారిందని విమర్శించారు. ఈ దుస్థితిలో మార్పు రావాలన్న, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టాలన్నారు. రామన్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని వెంకట్రావ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటి సంఘాల అధ్యక్షులు అళ్ళ. గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

## "బడ్జెట్ పేరుతో మరోసారి బాదుడుకు జగన్ సర్కార్ సిద్ధం"

### - పెదపాడు మండలం అప్పన్నవీడులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న చింతమనేని

దెందులూరు (చైతన్యరథం): బడ్జెట్ పేరుతో మరోసారి ప్రజలపై బాదుడుకు జగన్ సిద్ధంగా ఉన్నారని, ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశ పెట్టిన బడ్జెట్లో అంచనాలు కొండంత ఉంటే , ఖర్చులు మాత్రం చిగురుటాకు అంత ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్,



దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

పెదపాడు మండలం అప్పన్నవీడులో గురువారం జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుదు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు. తమ గ్రామానికి విచ్చేసిన చింతమనేనికి పూల జల్లులు, మహిళల మంగళ హారతులతో ప్రజలు ఘన స్వాగతం పలికారు..

ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "రాష్ట్రంలో రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును రూ. 44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనకె దక్కుతుందని అన్నారు.పరిపాలన పట్ల కనీస అవగాహన లేని జగన్ వల్ల రాష్ట్రం అప్పులాంధ్రప్రదేశ్ గా మారిపోయిందని, ప్రజలపై మళ్ళీ మళ్ళీ పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవని అన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు ఉందని, మద్యం బాండ్లు - రూ. 16,000 కోట్లు, కార్పొరేషన్ హామీలు రూ.1,10,603 కోట్లు, కార్పొరేషన్ తనఖాలు రూ.94,928 కోట్లు, డిస్కమ్ బకాయిలు - రూ.27,284 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు - 95,400 కోట్లు తో వైసిపి హయాంలో రాష్ట్రం మొత్తం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని అన్నారు.

చైతన్యరథం

# సామాజిక మార్పునకే నా మద్దతు: ఉపాసన



సమాజంలో మార్పు రావాలని కోరుకునే ప్రతి లీడర్ ఎవరైనా సరే సపోర్ట్ చేయాలనేది నా అభిప్రాయం మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ సతీమణి ఉపాసన తెలిపారు. ఉపాసన సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండడం మనం చూస్తూనే ఉన్నాం.

తాజాగా ఉపాసన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు రాజకీయాల్లో రావాలన్న ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. అయితే తమిళ స్టార్ విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై తను మద్దతు ఇస్తానని కామెంట్ చేశారు.

సినిమా, రాజకీయ రంగానికి అవినాభావ సంబంధం ఉంది. సినిమాల్లో వచ్చిన పాపులారిటీతోనే రాజకీయాల్లోకి వెళతారనే విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే బాటలో తమిళ్ స్టార్ హీరో విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే తను పెట్టబోతున్న కొత్త పార్టీ 'తమిళగ వెట్రి కజగం' పేరును ప్రకటించారు.

'సినీ పరిశ్రమకు చెందిన చాలా మంది రాజకీయాల్లో రాణించారు. ముఖ్యమంత్రులుగా సేవలు చేశారు. విజయ్ నటుడిగా ఎంతో మంది హృదయాలను గెలుచుకున్నారు. ఇప్పుడు ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారంటే అది చాలా గొప్ప విషయం. సమాజంలో మార్పు రావాలని కోరుకునే లీడర్ ఎవరైనా సరే సపోర్ట్ చేయాలనేది నా అభిప్రాయం. ఒకవేళ అలాంటి వాళ్లకు సపోర్ట్ చేయకపోయినా.. వెనక్కి మాత్రం లాగకూడదు. విజయ్ గొప్ప రాజకీయ నాయకుడికి మద్దతు ఇస్తానన్నారు.

# నేనెప్పుడూ పెద్దహీరోనని భావించలేదు: సైఫ్



ప్రభాస్ హీరోగా తెరకెక్కిన చిత్రం ఆదిపురుష్'. ఇందులో లంకేశ్ పాత్రలో కనిపించిన బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ తాజాగా ఈ సినిమా ఫలితంపై స్పందించారు.

'నేనెప్పుడూ పెద్దహీరోని అని భావించలేదు. ఎప్పటికీ అలా అనుకోను. నా తల్లిదండ్రులు కూడా సినిమా పరిశ్రమకు చెందినవారే అయినప్పటికీ ఎప్పుడూ సాధారణ జీవితాన్నే గడిపారు. జీవితంలో దృష్టి పెట్టాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. నేను వాస్తవంలో బతకాలని కోరుకుంటాను. ఓటమి గురించి భయపడను. ఉదాహరణకు 'ఆదిపురుష్' సినిమానే తీసుకుందాం.. రిస్కు చేశారని అందరూ అన్నారు. ఎంతోమంది విమర్శించారు. కొత్తగా ప్రయత్నించినపుడు హిట్ కాకపోయినా అధైర్యపడకూడదు. దురదృష్టం కొద్దీ అది విజయం సాధించలేదనుకోవాలి. తర్వాత సినిమాలో రెట్టింపు ఉత్సాహంతో అలరించాలని పని చేయాలి. నేను అదే చేశాను' అన్నారు.

ప్రభాస్ రాముడిగా కనిపించిన 'ఆదిపురుష్'ను ప్రకటించిన నాటినుంచి విడుదలయ్యే వరకు వరుసగా వివాదాలు చుట్టుముట్టాయి. పాత్రల వేషధారణ మొదలు సన్నివేశాల్లో వాడిన భాష, చిత్రీకరించిన ప్రదేశాలపై ఎన్నో విమర్శలు వెల్లువెత్తాయి. భారీ అంచనాల మధ్య గతేడాది జూన్ 16న విడుదలైన ఈ చిత్రం వాటిని అందుకోవడంలో విఫలమైంది.


# అఖండ 2కు రంగం సిద్ధం



నందమూరి బాలకృష్ణ బోయపాటి కాంబోలో వచ్చిన అత్యంత ప్రత్యేకమైన మూవీ "అఖండ". 2021 డిసెంబర్ లో రిలీజ్ అయిన ఈ మూవీ బాక్స్ ఆఫీస్ వద్ద కలెక్షన్ల పరంగా దుమ్మురేపింది. ఈ మూవీ "అఖండ"కు సీక్వెల్ కూడా ఉంటుందన్న విషయాన్ని మేకర్స్ చాలా రోజుల క్రితమే చెప్పారు. అయితే ఈ సీక్వెల్ ఎప్పుడు తెరకెక్కుతుంది అన్న విషయంపై ఎలాంటి అప్డేట్ లేదు. అయితే తాజాగా "అఖండ 2కు నిర్మాత ఎవరు అన్న విషయం నందమూరి అభిమానులను కన్ఫ్యూజన్‌లోకి నెట్టేసింది.

ఇటీవలే బోయపాటి శ్రీను దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై ఓ సినిమా రూపొందనున్నట్లు ఆ సంస్థ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. కథానాయకుడు ఎవరనే వివరాలు మాత్రం వెల్లడించలేదు. అల్లు అర్జున్, సూర్య కోసం బోయపాటి శ్రీను కథలు సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఆ కథానాయకులు ప్రస్తుతం ఇతర చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఈ దశలోనే బాలకృష్ణ బోయపాటి శ్రీను కలయికలో సినిమా గురించి పరిశ్రమ వర్గాలు ప్రముఖంగా మాట్లాడుకోవడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మరి ఈ కలయికలో 'అఖండ2'నే పట్టాలెక్కుతుందా లేక, వేరే కథతో సినిమా చేస్తారా అనేది తేలాల్సి ఉంది.

# రజనీ డైలాగ్స్ అదుర్స్..



మొయిద్దీన్ భాయ్ పాత్రలో సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'లాల్ సలామ్' సినిమాను లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. సుభాస్కరణ్ నిర్మాతగా.. ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 9న విడుదల కాబోతోంది. బుధవారం సాయంత్రం ఈ మూవీ ట్రైలర్‌ను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. "ఊర్లో ఒక్క మగాడు లేడా? ఊర్లో ఉన్నోళ్లందరినీ తీసుకెళ్లి బొక్కలో వేశారు" అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభం అయింది. ఆ తరువాత ఊరి వాతావరణం, క్రికెట్ ఆట, జాతర సీన్లు, రాజకీయంతో ముడిపడ్డ సన్నివేశాలను చూపించారు. "మందిని కూడ బెట్టేవాడి కన్నా.. ఎవడి వెనకాల మంది ఉంటారో వాడే చాలా ప్రమాదకరం.. వాడ్ని ప్రాణాలతో వదిలి పెట్టకూడదు" అనే డైలాగ్‌తో రజినీకాంత్ ఎంట్రీ అదిరిపోయింది. "బిడ్డ సంపాదిస్తే ఇంటికి గౌరవం.. బిడ్డ సాధిస్తే దేశానికే గౌరవం", "మతాన్ని నమ్మితే మనసులో ఉంచుకో.. మానవత్వాన్ని అందరితో పంచుకో.. ఇండియన్‌గా నేర్చుకోవాల్సింది అదే" అని తలైవా రజినీకాంత్ చెప్పే డైలాగ్స్ అద్భుతంగా ఉన్నాయి. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమాలో కథ ఎలా ఉండబోతోందో అర్థం అవుతుంది. ఈ చిత్రాన్ని రజనీ కూతురు ఐశ్వర్య రజినీకాంత్ డైరెక్ట్ చేయగా.. లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. ఈ సినిమా ఫిబ్రవరి 9న విడుదల కాబోతోంది.

# ఇంగ్లండ్ కోచ్‌కు క్షమాపణలు చెప్పిన: గౌతమ్



ఇంగ్లండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌కు ఆటగాళ్లందరి ముందు క్షమాపణలు చెప్పానని టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. ఐపీఎల్‌లో తామిద్దరం కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ఆడే సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపాడు. 2012 ఐపీఎల్ సీజన్ ఫైనల్‌కు ముందు ఈ ఘటన చోటు చేసుకుందన్నాడు.

కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలిసారి 2012 సీజన్‌లో విజేతగా నిలిచింది. ఈ సీజన్ ఫైనల్ మ్యాచ్‌కు ఆ జట్టు స్టార్ పేసర్ లక్ష్మీపతి బాలాజీ గాయపడటంతో ఓవర్‌సీస్ పేసర్ బ్రెట్‌లీని బరిలోకి దించాల్సి వచ్చింది. దాంతో స్టార్ బ్యాటర్ అయిన బ్రెండన్ మెక్‌కల్లమ్‌పై ఆ జట్టు వేటువేయాల్సి వచ్చింది. ఈ ఘటననే తాజాగా గుర్తు చేసుకున్న గంభీర్.. కెప్టెన్‌గా మెక్‌కల్లమ్‌కు జట్టులోని ఆటగాళ్లందరి ముందు క్షమాపణలు చెప్పానని గుర్తు చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.

# రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య మధ్య మరో వివాదం..




ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్గా రోహిత్ శర్మను తప్పించి హార్దిక్ పాండ్యను నియమించడం తీవ్ర చర్చనీయాంశమైంది. గత కొన్ని నెలలుగా ఈ అంశంపై అనేక కథనాలు వస్తూనే ఉన్నాయి. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడంపై MI కోచ్ మార్క్ బౌచర్ వివరణ ఇచ్చినా దీనిపై అనేక విమర్శలు రావడంతో పాటు రోహిత్ భార్య రితికా సైతం స్పందించింది. ఈ ఘటన జరిగిన తర్వాత ఇద్దరు క్రికెటర్లు సామాజిక మాధ్యమాల్లో ఒకరిని ఒకరు అనుకరించడం లేదనే చర్చ నడుస్తోంది. దీనిపై ఎలాంటి స్పష్టత లేకున్నా పలువురు ఫ్యాన్స్ మాత్రం కామెంట్లు చేస్తున్నారు. రోహిత్ కెప్టెన్సీలో ముంబయి ఇండియన్స్ ఐదుసార్లు విజేతగా నిలిచింది. అయినా గత డిసెంబరులో ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యను జట్టులోకి తీసుకుని కెప్టెన్గా నియమించారు. అంతకుముందు హార్దిక్ నాయకత్వంలో గుజరాత్ టైటాన్స్ తన మొదటి సీజన్ (2022)లోనే విజేతగా అవతరించింది. గత సంవత్సరంలో రన్నరప్‌గా నిలిచింది.



కోచ్ బౌచర్ మాట్లాడుతూ రోహిత్‌ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పిస్తే పూర్తి సమయాన్ని బ్యాటింగ్‌పై కేటాయించి మరింత మెరుగ్గా ఆడతాడని జట్టు ఆశిస్తోందన్నాడు. ఈ వ్యాఖ్యలపై రోహిత్ భార్య రితికా సాజెద్ స్పందిస్తూ ఫ్రాంచైజీలో అంతా బాగాలేదని ఆమె వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ముంబయి జట్టును హార్దిక్ సమర్థవంతంగా నడిపిస్తాడా అని మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా అన్నాడు. ఆటగాళ్లందరినీ సమన్వయపరిచి జట్టును ముందుకు నడిపించడమే హార్దిక్ పాండ్య ముందున్న పెద్ద సవాల్ అని ఆకాశ్ చోప్రా అన్నాడు.

# పుమా బ్రాండ్ అంబాసిడర్‌గా కోహ్లీ..




భారతదేశపు స్టార్ ఆటగాడు, ఆసియాలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న అథ్లెట్ విరాట్ కోహ్లి ప్యూమా బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగాలని కోరుకుంటుంది. ఈ రన్ మెషిన్ గత కొన్నాళ్లుగా ప్రముఖ స్పోర్ట్స్ కంపెనీ ప్యూమాకు ప్రచారకర్తగా కొనసాగుతున్నాడు. అయితే.. గత రెండు మూడు రోజులుగా కోహ్లీ.. ప్యూమాను వీడనున్నాడనే వార్తలు ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి.

ఎనిమిందేండ్లుగా పుమా అంబాసిడర్‌గా ఉన్న కోహ్లీ.. త్వరలోనే భారత్‌కు చెందిన అజిలిటాస్ స్పోర్ట్స్ కంపెనీతో ఒప్పందం చేసుకోనున్నడనే వార్తలు వినిపించాయి. కానీ, ప్యూమా మేనేజింగ్ డైరెక్టర్ కార్తిక్ బాలగోపాలన్ మాత్రం ఆ వార్తల్ని కొట్టిపారేశాడు. 'కోహ్లీతో పుమా అనుబంధం సుదీర్ఘమైనది. ఆ బంధం కొనసాగుతూనే ఉంటుంది' అని గురువారం బాలగోపాలన్ ఓ ప్రకటనలో తెలిపాడు.

జర్మనీకి చెందిన పుమా కంపెనీ ఈ నిర్ణయం, 2017లో 110 కోట్ల డీల్‌తో ప్రారంభమైన విరాట్ కోహ్లి, ప్యూమా మధ్య దీర్ఘకాల అనుబంధానికి ముగింపు పలికింది. కోహ్లీతో పాటు భార్య అనుష్క శర్మ, బాక్సర్ మేరీ కోమ్, హర్మన్‌ప్రీత్ కౌర్, మహ్మద్ షమీలు భారత్‌లో పుమా ప్రచారకర్తలుగా కొనసాగుతున్నారు.

వన్డే వరల్డ్ కప్‌లో సెంచరీలతో రికార్డు నెలకొల్పిన విరాట్.. కొత్తే ఏడాది స్వదేశంలో ఎప్పుడు మైదానంలోకి దిగుతాడో తెలియడం లేదు. అవును.. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఈ స్టార్ బ్యాటర్ ఆడడంపై సందిగ్ధత నెలకొంది. వ్యక్తిగత కారణాలతో మొదట తొలి రెండు టెస్టులు ఆడని విరాట్.. ఇప్పుడు ఏకంగా సిరీస్ మొత్తం దూరమవుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి.

తొలి రెండు టెస్టులు ముగియడంతో.. మిగతా మూడు టెస్టులకు బీసీసీఐ రెండు రోజుల్లో స్క్వాడ్‌ను ప్రకటించనుంది. దాంతో, ఆ లిస్ట్‌లో కోహ్లీ పేరు ఉండాలని ఫ్యాన్స్ కోరకుంటున్నారు. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్‌లు చెరొక మ్యాచ్ గెలిచాయి. కీలకమైన మూడో టెస్టు రాజ్‌కోట్‌లో ఫిబ్రవరి 15వ తేదీన జరుగనుంది.

# యూపీఏ హయాంలో ఆర్థిక వ్యవస్థ నాశనం

**– లోక్‌సభలో శ్వేతపత్రం పెట్టిన ప్రభుత్వం – పోటీగా నల్ల పత్రం విడుదల చేసిన కాంగ్రెస్**



ఢిల్లీ: పదేళ్ల యుపీఏ పాలనలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ సర్వ నాశనం అయ్యిందని, వాజేపేయి నుండి ఆరోగ్యవంతమైన ఆర్థిక వ్యవస్థను అందుకున్న మన్మోహన్ నేతృత్వంలోని యుపీఏ సర్కార్ దేశ ఆర్థిక వ్యవస్థను అచేతనంగా మార్చిందని లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన శ్వేతపత్రం పేర్కొంది. భారత దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం గురువారం నాడు పార్లమెంట్‌లో ఈ శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టింది. దీనిపై శుక్రవారం నాడు పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. "ఆర్థికవృద్ధి పరంగా 2014 వరకు మనం ఎక్కడ ఉన్నాం... ఇప్పుడు ఏ స్థాయికి చేరాం అని తెలుసుకోవడానికి ఇది సరైన సమయం. గత ప్రభుత్వాల పాలనలో నిర్వహణ లోపాల నుంచి పాఠాలు నేర్చుకుని... వృద్ధి దిశగా ఎలా పయనిస్తున్నామో చెప్పడమే మా ఉద్దేశం. అందుకే ఈ శ్వేత పత్రాన్ని సభ ముందుకు తీసుకొచ్చాం" అని నిర్మలా సీతారామన్ ఈసందర్భంగా వెల్లడించారు. శ్వేతపత్రంలో యుపీఏ నాశనం చేసిన దేశ ఆర్థిక వ్యవస్థను మోడీ ప్రభుత్వం సరైన దారిలో పెట్టిందని, ఈ పదేళ్ల తర్వాత దేశంలో ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. అప్పట్లో భారత ఆర్థిక వ్యవస్థపైన ప్రపంచ దేశాలకు ఎటువంటి నమ్మకం లేదని, కానీ ఈ కాలంలో మన దేశం ప్రపంచానికి స్ఫూర్తినిచ్చే స్థాయికి ఎదిగిందని తెలిపారు. అప్పట్లో నిర్వహించిన కామన్‌వెల్త్ గేమ్స్‌లో కుంభకోణాలు చూశామని, కానీ ఇప్పుడు 2023లో ఏడాది పాటు జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. యుపీఏ పదేళ్ల పాలనా కాలంలో 2జీ, కోల్ గేట్ లాంటి ఎన్నో కుంభకోణాలను చూశామని, రెండెంకల ద్రవ్యోల్బణం, విదేశీ మారక నిల్వల సంక్షోభం లాంటి సవాళ్లను కూడా ఎదుర్కొన్నామని పేర్కొన్నారు.

అప్పట్లో 2జీ స్కామ్ జరగగా ఇప్పుడు తక్కువ రేట్లతో అందరికీ 4జీ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిందని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా 5జీ నెట్‌వర్క్‌ను ప్రవేశపెడుతున్నామని శ్వేతపత్రంలో తెలిపారు. అప్పట్లో కోల్ గేట్ కుంభకోణం చూశామని, ఇప్పుడు ప్రభుత్వ సహజవనరులను అత్యంత పారదర్శక పద్ధతుల్లో వేలం వేస్తోందని చెప్పారు. అప్పట్లో విదేశీ మారక ద్రవ్యం నిల్వల కొరత ఉండేదని, ఇప్పుడు 620 బిలియన్ అమెరికన్ డాలర్ల రిజర్వ్ నిధులు ఉన్నాయని తెలిపారు. మొత్తంగా చూస్తే యుపీఏ హయంలో అనారోగ్యం పాలైన ఆర్థిక వ్యవస్థను మోడీ ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టిందని, కఠిన నిర్ణయాలు తీసుకొని దేశ ఆర్థిక రంగాన్ని పరుగులు పెట్టించిందని పేర్కొన్నారు. రాజకీయంగా, విధానాల పరంగా ఎన్డీయే ప్రభుత్వం బలంగా ఉందని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్నామని శ్వేతపత్రంలో పేర్కొన్నారు.

**నల్లపత్రం విడుదల చేసిన కాంగ్రెస్**

కాగా ఎన్డీయే ప్రభుత్వ శ్వేతపత్రానికి పోటీగా ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో దేశం ఏవిధమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందో తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నల్లపత్రాన్ని విడుదల చేసింది. ఈ పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విడుదల చేశారు. 'పది సంవత్సరాల అన్యాయ కాలం' పేరుతో 54 పేజీల పత్రాన్ని విడుదల చేశారు.

మోదీ పాలన కాలంలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందని, రైతులు కష్టాల్లో ఉన్నారని, పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశాయని నల్లపత్రంలో పేర్కొన్నారు. గత 45 ఏళ్లలో ఎప్పుడూ లేనంతగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, ధనికులు, పేదలు మధ్య మరింత అంతరం పెరిగిపోయిందని, పేదలు మరింత పేదలుగా మారిపోయారని, ఈ కాలంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలపై దారుణమైన అణిచివేత జరిగిందని నల్లపత్రంలో పేర్కొన్నారు. దేశంలో మోదానీ రాజ్యం నడుస్తోందని, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం పెరిగిపోయిందని, ఆర్థిక నేరస్థులను స్వేచ్ఛగా మోదీ ప్రభుత్వం వదిలేసిందని ఆ నల్ల పత్రంలో పేర్కొన్నారు.

# ఢిల్లీలో కేరళ రాష్ట్ర సీఎం నిరసన

**- నిధుల విడుదలలో కేంద్రం వివక్షపై ఆగ్రహం**
**- పాల్గొన్న ఢిల్లీ, పంజాబ్ సీఎంలు**

ఢిల్లీ: రాజ్యాంగ బద్ధంగా రాష్ట్రానికి బదలాయించిన నిధుల విడుదలలో వివక్షను నిరసిస్తూ, సమాఖ్యతత్వానికి తూట్లు పొడవడాన్ని వ్యతిరేకిస్తూ కేరళ సిఎం పినరయి విజయన్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన అధికార కూటమి లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్(ఎల్‌డిఎఫ్) ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొన్నారు. కాగా కేరళ సిఎం చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలుపుతూ ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్ కూడా పాల్గొన్నారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు మినహా ఇండియా కూటమిలో ఉన్న ఇతర పార్టీల ప్రతినిధులు కూడా పాల్గొని కేరళ సిఎం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని కేరళ సిఎం విజయన్ ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వం ఫెడరలిజాన్ని దెబ్బతీస్తోందని, ఇది అన్ని రాష్ట్రాలకు నష్టం కలుగ జేస్తుందని అన్నారు. తాము తమ న్యాయమైన హక్కుల సాధన కోసం డిమాండ్ చేస్తుంటే కొంతమంది తమ పోరాటాన్ని ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య ఘర్షణగా చిత్రీకరిస్తున్నారని, ఇది సరైంది కాదని అన్నారు. బిజెపియేతర రాష్ట్రాలన్నీ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వల్ల నష్టపోతున్నాయని, తాము కూడా అందులో భాగమేనని, తమ హక్కుల సాధన కోసం మౌనంగా ఉండబోమని అన్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు తమ హక్కుల సాధనం కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్‌కు వచ్చి ఆందోళన




చేయాల్సి రావడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టేందుకు గవర్నర్లను, లెఫ్టినెంట్ గవర్నర్లను వాడుకుంటోందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు దేశంలోని 70 కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని, వీరిందరినీ శత్రువులుగా చూస్తారా అని ప్రధాని మోదీని కేజ్రీవాల్ ప్రశ్నించారు. పంజాబ్ సిఎం మాన్ మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రానికి కూడా నిధుల విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని చెప్పారు. బిజెపి దేశమంతా మతతత్వాన్ని వ్యాపింపచేయడంలో బిజీగా ఉందని, దేశభక్తిపై సంఘపరివార్ నుండి నేర్చుకోవాల్సిన స్థితిలో తాము లేమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ రాజా కూడా పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడికి బయల్దేరిన రైతులు

**- ఢిల్లీ శివార్లలో టెన్షన్..టెన్షన్...**

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ శివార్లలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నోయిడా , గ్రేటర్ నోయిడా పరిధిలోని రైతులు పార్లమెంట్ ముట్టడికి బయల్దేరడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు. ర్యాపిడ్ యాక్షన్ బృందాలు కూడా రంగంలోకి దిగాయి. ప్రతిఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి నగరంలోకి అనుమతిస్తున్నారు. ఈక్రమంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వేలాది వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఊహించని పరిణామాలు ఎదురైతే ఎదుర్కొనేందుకు వీలుగా అల్లర్ల నియంత్రణ వాహనాలను, జల ఫిరంగులను పోలీసులు సిద్ధం చేసి ఉంచారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేశారు. రైతులు గుమిగూడకుండా వారిని అడ్డుకుంటున్నారు. ఢిల్లీలో ఇంత భారీస్థాయిలో ఆందోళన చేపట్టేందుకు రైతులు సిద్ధమవడం గత మూడేళ్లలో ఇదే తొలిసారి. ఇంతకుముందు హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన రైతులు ఢిల్లీ శివార్లలో రోడ్లను దిగ్బంధించి నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. ప్లాట్లుగా అభివృద్ధి చేస్తామని నమ్మించి తమ భూమిని స్థానిక ప్రభుత్వాలు దోచుకున్నాయని, తగినంత పరిహారం చెల్లించలేదని నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంత రైతులు గత కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. తాజాగా వారంతా పార్లమెంట్ ముట్టడికి బయల్దేరారు. సమాచారం అందుకున్న నోయిడా పోలీసులు... దిల్లీలోకి ప్రవేశించకముందే వారిని అడ్డుకున్నారు. ఈ ఆందోళనల ముసుగులో కొన్ని సంఘ విద్రోహశక్తులు హింసకు పాల్పడే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వెంటనే అక్కడినుంచి వెళ్లిపోవాలని పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు మంగళవారం హరియాణా, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన రైతులు ఢిల్లీకి ట్రాక్టర్ మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. కనీస మద్దతు ధరపై చట్టం తీసుకురావాలని, రైతులకు పింఛను, పంటబీమా, 2020 ఆందోళనల్లో రైతులపై పెట్టిన కేసులు కొట్టివేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈనేపథ్యంలో మునుపటి పరిస్థితులు పునరావృతం కాకుండా హరియాణా, పంజాబ్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. గత ఆందోళనల్లో క్రియాశీలంగా పని చేసినవారిని అదుపులోకి తీసుకుంటున్నారు. అయా రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి... రాజధానిలోకి రైతులు ప్రవేశించకుండా అడ్డుకుంటున్నారు. అంతర్ రాష్ట్ర



సరిహద్దుల్లో ఇసుకబస్తాలతో గోడలు, సిమెంట్ బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఆందోళనలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

## భారత్-మయన్మార్ మధ్య యథేచ్ఛగా రాకపోకలు బంద్ : అమిత్ షా

ఢిల్లీ: దేశ అంతర్గత భద్రత దృష్ట్యా మయన్మార్-భారత్ మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. సరిహద్దులను బలోపేతం చేసేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేశభద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా తదితర అంశాల కారణంగా భారత్-మయన్మార్ మధ్య యథేచ్ఛగా రాకపోకలు జరపడాన్ని నిలిపివేస్తున్నామని, ఈ దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని, తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని అమిత్ షా చెప్పారు. ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్ మయన్మార్‌తో సరిహద్దును కలిగిఉన్నాయి. ఇప్పటి వరకు ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు యథేచ్ఛగా రాకపోకలు జరపవచ్చు. అయితే ఇటీవల కాలంలో మయన్మార్‌లో అంతర్గత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, కొంత మంది సైనికులు, ప్రజలు బోర్డర్ దాటి భారత్‌లోకి ప్రవేశిస్తున్నారని, వీరంతా భారత్‌లోనే ఉండిపోవడాని ప్రయత్నిస్తున్నారని దీనిపై ఈశాన్య రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సరిహద్దుల్లో కంచె నిర్మించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కొనసాగింపుగా ఈ నిర్ణయం తీసుకుంది.

## ప్రధాని మోదీ ఓబీసీ కాదన్న రాహుల్

**- స్పందించిన కేంద్ర ప్రభుత్వం**



**భువనేశ్వర్:** తన కులానికి సంబంధించి ప్రధాని మోదీ అందర్నీ తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆయన చెప్పుకుంటున్నట్లుగా మోదీ ఓబీసీ కులంలో పుట్టలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒడిస్సాలో భారత్ జోడో న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ఇతర వెనుకబడిన కులంలో పుట్టలేదన్నారు. అగ్రవర్ణానికి చెందిన తెలీ కులంలో మోదీ జన్మించారని, ఆ కులాన్ని 2000 ఏడాదిలో బిజెపి పాలనలో ఓబీసీ జాబితాలో చేర్చారని తెలిపారు. ఈ విషయాన్ని దాచిపెట్టి తాను ఓబీసీనంటూ ప్రధాని మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రాహుల్ విమర్శించారు. ప్రధాని మోదీ ఓబీసీలకు కనీసం షేక్ హ్యాండ్ కూడా ఇవ్వడని, అదే బిలియనీర్లనయితే వాటేసుకుంటారని అన్నారు. కాగా రాహుల్ ఆరోపణపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. మోదీ పుట్టిన మోద్ గాంచీ ఉపకులం గుజరాత్ ప్రభుత్వ జాబితాలో సామాజికంగా, విద్యపరంగా ఇతర వెనుక బడిన కులాల జాబితాలోనే ఉందని స్పష్టం చేసింది.

## ఇండియా కూటమితో తేలని పొత్తు చర్చలు

**- అసోంలో ముగ్గురు అభ్యర్థులను ప్రకటించిన ఆప్**

**న్యూఢిల్లీ:** ఇండియా కూటమితో నెలల తరబడి సాగుతున్న చర్చల్లో ఇంతవరకు ఏమీ తేలకపోవడంతో అలసిపోయిన ఆప్ నేతలు అస్సోంలో తాము పోటీ చేయబోయే మూడు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఇది ఇండియా కూటమికి పెద్ద దెబ్బగా విశ్లేషకులు చెబుతున్నారు. గురువారం నాడు ఆప్ రాజ్యసభ ఎంపీ సందీప్ పాఠక్ అసోంలో తాము పోటీచేయబోయే మూడు స్థానాల అభ్యర్థులను ప్రకటించారు. దింబర్గ్ నుండి మనోజ్ దనోహర్, గౌహతి నుంచి భవేన్ చౌదరి, సోనిత్ పూర్ నుంచి రిషి రాజ్ పోటీ చేస్తారని చెప్పారు. ఎన్నికలకు సమయం తక్కువగా ఉండడంతో, ప్రచారం చేసుకోవాల్సిన పరిస్థితుల్లో అభ్యర్థులను ప్రకటించినట్లు సందీప్ తెలిపారు. ఈ ముగ్గుర్ని ఇండియా కూటమి అంగీకరిస్తుందని తాము ఆశాభావంతో ఉన్నామన్నారు. తాము ఇండియా కూటమిలోనే ఉన్నామని, పరిణితి చెందిన భాగాస్వామిగా తాము కొనసాగుతున్నామని చెప్పారు. నెలల తరబడి చర్చలు జరిగినా పొత్తులపై తేలలేదని, ఇంతలో ఎన్నికలకు సమయం దగ్గరపడడంతో తాము అభ్యర్థులను ప్రకటించినట్లు సందీప్ తెలిపారు.

# ఇరాక్‌లోని మిలిటెంట్ స్థావరాలపై అమెరికా దాడి

## - కీలక కమాండ్ హతం



వాషింగ్టన్: ఇరాక్‌లోని మిలిటెంట్ల స్థావరాలపై బుధవారం జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ మద్దతున్న ఓ కీలక కమాండర్ హతమైనట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని అగ్రరాజ్య స్థావరాలపై జరుగుతున్న దాడుల్లో అతడి హస్తం ఉందని తెలిపింది. జోర్డాన్‌లో ఇటీవల ముగ్గురు అమెరికా సైనికుల మరణానికి ప్రతీకారంగానే తాము ఈ దాడి చేశామని వివరించింది. బాగ్దాద్‌లో కారులో వెళ్తున్న కమాండర్‌ను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్లు యూఎస్ సైనికాధికారి ఒకరు వెల్లడించారు. ఈ ఘటనలో సామాన్య పౌరులు మరణించిన ఆనవాళ్లు లేవని తెలిపారు. కేవలం కారు మాత్రమే దగ్ధమైనట్లు చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బహుశా ఆర్9ఎక్స్ అనే హెల్‌ఫైర్ రకం క్షిపణిని ఉపయోగించి ఉంటారని అమెరికా మాజీ సైనికాధికారి ఒకరు తెలిపారు. పేలుడు తీవ్రత ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించారు. 2020లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కీలక కమాండర్ ఖాసీమ్ సులేమానీని సైతం అమెరికా ఇదే తరహాలో హతమార్చింది. ఇరాన్ మద్దతున్న కతైబ్ హెజ్‌బొల్లా మిలిటెంట్ గ్రూప్ మరికొన్ని సంస్థలతో కలిసి మధ్యప్రాచ్యంలోని తమ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని అమెరికా తెలిపింది. అందులో భాగంగా ఇటీవల జోర్డాన్‌లో దాడి జరిగినట్లు గుర్తుచేసింది. వాటికి ప్రతీకారంగా ఇరాక్, సిరియాల్లో ఇరాన్ మద్దతుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మిలిటెంట్ గ్రూప్‌లపై దాడులు చేస్తున్నట్లు వివరించింది. ఈ క్రమంలో బుధవారం కతైబ్ హెజ్‌బొల్లాకు చెందిన కీలక కమాండర్ అబూ బకర్ అల్-సాదిని మట్టుబెట్టామని తెలిపింది. దీన్ని ఆ సంస్థతో పాటు ఇరాక్ ఇంటీరియర్ మంత్రిత్వశాఖ అధికారి సైతం ధ్రువీకరించారు. స్వయం ప్రకటిత పారామిలిటరీ గ్రూప్‌ల సంకీర్ణం హషెద్ అల్-షాబీ... అమెరికా చర్యలను ఖండించింది. శుక్రవారం అగ్రరాజ్యం జరిపిన దాడిలో 18 మంది తమ ఫైటర్లు మరణించినట్లు వెల్లడించింది. మరో 88 మంది గాయపడ్డారని తెలిపింది. హషెద్ అల్-షాబీని లక్ష్యంగా చేసుకోవటం నిప్పుతో చెలగాటమేనని ఆ గ్రూప్ నాయకుడు ఫలేహ్ అల్-ఫయ్యద్ హెచ్చరించారు. మరోవైపు అమెరికా (ఆత) దళాలు సిరియాలో చేసిన దాడుల్లో ఇరాన్‌కు మద్దతుగా పోరాడుతున్న 29 మంది మరణించారని ఓ మానవహక్కుల సంస్థ తెలిపింది. ఇరాక్‌లోని అమెరికా బలగాల ఉపసంహరణపై జనవరి నుంచి చర్చలు మొదలయ్యాయి. కచ్చితమైన గడువును తెలియజేయాలని ఇరాక్ ప్రధాని కోరుతున్నారు. ఉగ్రసంస్థ ఐసిస్‌పై పోరాటంలో భాగంగా ప్రస్తుతం ఇరాక్‌లో 2,500, సిరియాలో 900 మంది సైనికులను అమెరికా మోహరించింది.



# ఎన్నికల రోజున పాక్‌లో బాంబు పేలుళ్లు

## - నలుగురు పోలీసుల మృతి

ఇస్లామాబాద్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుళ్లు, కాల్పులతో వణికిపోయింది. ఖైబర్ పఖ్తూంఖ్వా ప్రావిన్స్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు దాడి చేశారు. బాంబులు విసిరి, కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నలుగురు పోలీసులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా... ముష్కరులు అక్కడినుంచి పరారయ్యారు. వారి కోసం పోలీసులు ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. అటు బలూచిస్థాన్‌లోనూ నేడు మరోసారి బాంబు పేలుళు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణనష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు. బలూచిస్థాన్‌లో బుధవారం కూడా పేలుళ్లు చోటుచేసుకుని 30 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదీ చదవండి: పాక్‌లో సార్వత్రిక పోలింగ్... ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు...! పాక్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల దృష్ట్యా... నేటి ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. అయినప్పటికీ తాజా పేలుళ్లు తీవ్ర కలకలం సృష్టించాయి. దేశవ్యాప్తంగా 90వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగాయి. మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఓటింగ్ పూర్తవగానే లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

### ఇజ్రాయిల్‌ను హెచ్చరించిన అమెరికా..

# మానవత్వాన్ని మర్చిపోవద్దు

టెల్‌అవీవ్: గాజాలో కొన్ని నెలలుగా సైనిక చర్య చేపట్టిన ఇజ్రాయెల్‌ను అమెరికా విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ హెచ్చరించారు. ఐడీఎఫ్ దళాలు ఇతరులతో అమానవీయంగా ప్రవర్తించడానికి అక్టోబర్ 1 నాటి హమాస్ దాడులేమీ లైసెన్సులు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. ఇక కాల్పుల విరమణకు హమాస్ చేసిన ప్రతిపాదన విజయవంతమయ్యేది కాదని అభిప్రాయపడ్డారు. ఆ సమయంలో సదరు ప్రతిపాదన ఇరుపక్షాలు ఓ ఒప్పందానికి వచ్చేందుకు అవసరమైన వాతావరణం సృష్టిస్తుందన్నారు. "అక్టోబర్ 1 నాడు జరిగిన దాడుల్లో ఇజ్రాయెల్‌వాసులతో చాలా అమానవీయంగా ప్రవర్తించారు. గాజాలోని బందీలు కూడా అలాంటి అనుభవాన్నే ఎదుర్కొంటున్నారు. కానీ, వాటిని సాకుగా చూపి ఇతరులతో మానవత్వం మర్చిపోయి ప్రవర్తించడానికి అనుమతించం. గాజాలోని అత్యధికమంది ప్రజలకు అక్టోబర్ 1 నాటి దాడులతో సంబంధం లేదు. అక్కడ చాలామంది ప్రజలకు ఇజ్రాయెల్ నుంచి తరలించే సాయమే జీవనాధారం. మనలాగే వారికీ తల్లిదండ్రులు, బిడ్డలు ఉన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపిస్తూ... గౌరవప్రదమైన జీవనం సాగిస్తున్నవారున్నారు. మనం ఆ విషయాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదు. మనం కనీస మానవత్వాన్ని కోల్పోకూడదు" అని ఇజ్రాయెల్‌కు బ్లింకెన్ హితవు పలికారు. గాజాలో పౌరులకు రక్షణ కల్పించే విషయంలో ఇజ్రాయెల్‌పై అమెరికా నిరంతరం ఒత్తిడి తెస్తుందని బ్లింకెన్ వ్యాఖ్యానించారు. గాజాకు సాయం చేరవేయడానికి ఇజ్రాయెల్ పలు చర్యలు చేపట్టిందన్నారు. నవంబర్ తర్వాత పౌర కారిడార్లు



ఏర్పాటుచేసిందని గుర్తుచేశారు. ప్రాణాలను రక్షించే పరికరాల సరఫరా ఎప్పటికీ ఆపకూడదని ఆయన టెల్‌అవీవ్‌కు సూచించారు. మరోవైపు యూఎన్ఆర్ ఏడబ్ల్యూ సంస్థ కూడా అక్టోబర్ 1 నాటి దాడుల్లో తమ సిబ్బంది పాత్రపై దర్యాప్తు చేయాలని కోరింది. తన పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో బ్లింకెన్ భేటీ అయ్యారు. హమాస్‌తో ఒప్పందం కుదిరేందుకు అవసరమైన పని చేయాల్సిఉందన్నారు. తమ కృషి ఫలించి గాజాలోని బందీలు విడుదలవుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సమావేశానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇజ్రాయెల్ పీఎంవో విడుదల చేయలేదు.

# అక్కడ పెళ్లికి ముందు జన్యు పరీక్షలు తప్పనిసరి



మాస్కో: రష్యాలోని రిపబ్లిక్ ఆఫ్ బష్కోర్టోస్టన్‌లో డాక్టర్లు కొత్త ప్రతిపాదనలు చేస్తున్నారు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్న జంట ముందుగా జన్యు పరీక్షలు చేయించుకోవాలన్న నిబంధన విధించారు. ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టాలంటే జన్యు పరీక్షలు తప్పనిసరిగా అని తేల్చారు. వివాహ మహోత్సవానికి ముందు రిజిస్ట్రీ ఆఫీసులో కచ్చితంగా సర్టిఫికేట్‌ను జతపరుచాల్సి ఉంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. బష్కిర్ రాష్ట్ర ఆరోగ్య శాఖ చైర్మెన్ సలావత్ ఖర్సోవ్ తాజా ఆదేశాలపై ఓ క్లారిటీ ఇచ్చారు. పెళ్లి చేసుకోబోయే జంట తప్పనిసరిగా డీఎన్ఏ పరీక్షలు చేయించుకోవాలని, జనటిక్ స్క్రీనింగ్‌ను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవేళ ఆ జంట పెళ్లి చేసుకుంటే, వాళ్లకు పుట్టబోయే బిడ్డకు ఎటువంటి రుగ్మతలు కానీ అంగవైకల్యం కానీ ఉండకూడదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు. జనన రేటును పెంచాలని భావిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియ వల్ల కొన్ని సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. ఒకవేళ ఏదైనా లోపంతో పిల్లలు జన్మిస్తే, అప్పుడు అది జన్యు సంబంధిత సమస్య అవుతుందని, అలాంటి ఉపద్రవాలు జరగకుండా ఉండేందుకే జన్యు పరీక్షలను తప్పనిసరి చేస్తున్నామని ఖర్సోవ్ తెలిపారు. మ్యారేజీకి అనుమతి కావాలంటే కపుల్స్ కచ్చితంగా డీఎన్ఏ టెస్టు చేసుకోవాల్సిందే అన్నారు.

ఈ ఐడియాపై కొందరు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. పేరెంట్స్‌ను ఇది స్ట్రెస్‌కు గురి చేస్తుందని ఆ రాష్ట్ర కార్మిక మంత్రి లెనరా ఇవనోవా తెలిపారు. రష్యాలో ప్రతి ఏడాది సుమారు 25 వేల మంది శిశువులు జన్యుపరంపరమైన వ్యాధులతో జన్మిస్తున్నారు. ఎక్కువ సంఖ్యలో పిల్లలను కనాలని ఇటీవల పుతిన్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జన్యుపరమైన వ్యాధుల జాబితాను కూడా రిలీజ్ చేశారు. దాంట్లో 36 జెనటిక్ వ్యాధుల్ని సూచించారు. ఒకవేళ లోపాన్ని గుర్తిస్తే , వేగంగా చికిత్సను అందించవచ్చు అన్న అభిప్రాయాన్ని డాక్టర్లు వ్యక్తం చేస్తున్నారు.


# హమాస్ పేరు గుర్తురాక బైడెన్ ఆపసోపాలు





వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మతిమరుపు, తడబాట్ల కారణంగా నిత్యం వార్తల్లో నిలుస్తూ నెట్టింట విమర్శల పాలవుతున్నారు. ఏదో ఒక పొరపాటు చేస్తూ మీడియాకు చిక్కుతున్నారు. తాజాగా మరోసారి ఆయన టంగ్ స్లిప్ అయ్యి వార్తల్లోకెక్కారు. సమయానికి పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ పేరు గుర్తురాక దాన్ని 'ప్రతిపక్షం'గా పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌కు నిధులు అందించే ద్వైపాక్షిక ఇమ్మిగ్రేషన్, సరిహద్దు ఒప్పందానికి మద్దతు ఇవ్వాలని రిపబ్లికన్లను కోరుతూ మంగళవారం బైడెన్ ప్రసంగించారు. ఆ సమయంలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య బందీల విడుదల చర్చల పురోగతి గురించి అధ్యక్షుడిని మీడియా ప్రశ్నించింది. మీడియా ప్రశ్నకు బైడెన్ స్పందిస్తూ.. హమాస్ పేరు గుర్తురాక ఆపసోపాలు పడ్డారు. చివరికి తడబడుతూ 'ప్రతిపక్షం'గా పేర్కొన్నారు. 'ప్రతిపక్షం నుంచి ప్రతిస్పందన వచ్చింది' అంటూ చెప్పుకొచ్చారు. 'కొంత కదలిక ఉంది' అని తడబడుతూ ఆగిపోయిన బైడెన్.. 'నన్ను పదాలు వెతుక్కోనివ్వండి. ప్రతిస్పందన ఉంది. 'ప్రతిపక్షం' నుంచి ప్రతిస్పందన వచ్చింది, కానీ..' అంటూ చెప్పుకొచ్చారు. చివరికి ఒక రిపోర్టర్ 'హమాస్' అని చెప్పగానే అవును, నన్ను క్షమించండి అని బైడెన్ అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

కాగా, బైడెన్ ఇలా నోరు జారడం ఇదేమీ మొదటిసారి కాదు. కెమెరా సాక్షిగా ఎన్నో సార్లు తప్పిదాలు చేసి విమర్శల పాలయ్యారు. బైడెన్ గతంలోనూ పలుమార్లు ఇలా టంగ్ స్లిప్ అయ్యి పతాకశీర్షికలోకి ఎక్కిన సందర్భాలు అనేకం. ఓసారి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను ఫస్ట్ లేడీ అంటూ సంభోదించారు. సాధారణంగా అమెరికా అధ్యక్షుడి భార్యను ఫస్ట్ లేడీగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే. అయితే, ఉపాధ్యక్షురాలిని అలా సంబోధించడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అదేవిధంగా గతంలో ఓసారి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ పేరును పలకబోయి.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ అని సంభోదించబోయారు. ఇక మరో సందర్భంలో ఉక్రెయిన్ ప్రజలు అనబోయి.. ఇరాన్ ప్రజలు అని మాట్లాడారు. ఆ తర్వాత 'పుతిన్ ఉక్రెయిన్ పై యుద్ధంలో ఓడిపోయారు' అనబోయి 'పుతిన్ ఇరాక్ యుద్ధంలో ఓడిపోయారు' అంటూ సంభోదించారు. అలా పలు సందర్భాల్లో తన మతిమరుపు కారణంగా టంగ్ స్లిప్ అయ్యి విమర్శల పాలయ్యారు.


సైకో పోవాలి
సైకిల్ రావాలి
టిడిపి గెలుపు పక్కా
తేల్చిన నేషనల్ మీడియా
TDP
17 सीट
YSRCP
08 सीट
TDP
45%
YSRCP
41.1%
17 లోక్‌సభ సీట్లు టిడిపి కైవశం అయ్యే ఛాన్స్
8 కి పడిపోనున్న వైసీపీ లోక్‌సభ సీట్లు
INDIA TODAY
ఇండియా టుడే సర్వేలో వెల్లడి